
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి.. www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శనివారం
01-02-2025
పేజీలు: 02



# భారత్ బడ్జెట్ 2025

## మధ్యతరగతులకు భారీ ఊరట..

# రూ. 12 లక్షల వరకు నో టాక్స్

కేంద్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్ అంచనాలు పెంచేసింది. వేతనజీవులకు ట్యాక్స్ రేట్లు తగ్గింపుపై భారీ అంచనాలు ఉన్నాయి. వార్షికాదాయం రూ.10లక్షల వరకు ఉన్నవారిని ఆదాయపు పన్ను నుంచి మినహాయించవచ్చంటూ ఇప్పటికే ప్రముఖంగా వార్తలు వచ్చాయి. కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేల నుంచి పెంచుతారా అన్నదే అసలు పాయింట్.

**లోక్‌సభలో కేంద్ర బడ్జెట్..**

లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతరామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. అయితే బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు విపక్షాలు నిరసన తెలిపాయి. ఇక నిరసనలు మధ్యే ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు.

### మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట

- రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు
- రూ.12 లక్షలకు మించిన ఆదాయం ఉన్న వారికి శ్లాబులవారీగా పన్ను
- రూ.20 లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25% పన్ను
- రూ.24 లక్షల ఆదాయం దాటిన వారికి 30% శాతం పన్ను
- రూ.16 లక్షల నుంచి 20 లక్షల్లోపు ఆదాయంపై 20 శాతం పన్ను
- ఏ శ్రేణి వారికైనా రూ.4 లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు
- మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట

### తగ్గేవి ఇవే

- చేనేత వస్త్రాలు
- తోలు వస్తువులు
- మొబైల్ ఫోన్, బ్యాటరీ, టీవీ
- ఎలక్ట్రిక్ వెహికల్స్
- భారతదేశంలో తయారైన దుస్తులు
- వైద్య పరికరాలు
- క్యాన్సర్, అరుదైన వ్యాధులకు వాడే మందులు
- పలు రకాల ఖనిజాలు

### రూ. 12 లక్షల వరకు నో టాక్స్

- రూ.12 లక్షల రూపాయల వరకు ఆదాయ పన్ను మినహాయింపు
- రెట్టింపు అయిన ఆదాయ పన్ను మినహాయింపు
- మధ్య తరగతి ప్రజలే దేశ అభివృద్ధికి కీలకమన్న ప్రభుత్వం
- ఆదాయ పన్ను శ్లాబుల సంఖ్య తగ్గింపు

### ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన

దేశంలో కొత్తగా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం తీసుకొస్తున్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా దేశంలో వెనుకబడిన వంద జిల్లాల్లో వ్యవసాయ రంగ ప్రోత్సాహానికి ఉపయోగపడుతుందని చెప్పారు. కోటి 70లక్షల మంది గ్రామీణ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు నిర్మలాసీతారామన్.

### TDS, TCS రేట్ల తగ్గింపు

- మరింత సరళతరంగా కొత్త ఆదాయ పన్ను చట్టం
- నిబంధనలు, పదాలు దాదాపు 50 శాతం తగ్గింపు
- భారతీయ న్యాయ సంహిత చట్టం తరహాలో ఐటీ చట్టం
- మధ్య తరగతిని దృష్టిలో పెట్టుకొని ఆదాయ పన్ను
- TDS, TCS రేట్ల తగ్గింపు
- సీనియర్ సిటిజన్లకు TDS, TCS మినహాయింపు మొత్తం రూ.1 లక్షలకు పెంపు

### నిర్మల బడ్జెట్ పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట

- వచ్చేవారం కొత్త ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు ప్రవేవపెడతాం
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు నిధులు
- మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా రూ.1.50 లక్షల కోట్లు
- బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంపు
- బీమాలో FDI 74 శాతం నుంచి 100 శాతానికి



అనుమతి

- లక్ష ఇళ్ల నిర్మాణం కోసం రూ.15వేల కోట్లు

### దేశవ్యాప్తంగా 50 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

- మెడికల్ టూరిజం ప్రోత్సాహానికి వీసా నిబంధనల సరళీకరణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు నిధులు
- మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా రూ.1.50 లక్షల కోట్లు
- నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్
- విద్యుత్ రంగంలో సంస్కరణలు
- అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక
- వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్
- భూరికార్డుల డిజిటలైజేషన్‌కు అధిక ప్రాధాన్యం
- హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు
- IIT, IIScలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, గుర్తింపు కార్డులు
- ఈ-శ్రమ్ పోర్టల్ కింద నమోదు
- కోటి మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం

### బడ్జెట్ ప్రకటన.. సెన్సెక్స్ క్రాష్

బడ్జెట్ ప్రకటిస్తుండటంతో.. ఒక్కసారిగా లాభాల్లో పడ్డ సెన్సెక్స్.. ఇప్పుడు క్రాష్ అయ్యాయి.

### పన్ను సంస్కరణల్లో కీలక ముందడుగు

- వచ్చేవారం కొత్త ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు ప్రవేవపెడతాం
- ఫేస్‌లెస్ అసెస్‌మెంట్, రిటర్న్‌ల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేస్తాం

### కేంద్ర బడ్జెట్‌లో బిహార్‌కు భారీగా కేటాయింపులు

- బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేస్తాం
- కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు
- బిహార్‌లో ఈ సంస్థ ఏర్పాటు
- మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక
- IIT పాట్నా విస్తరిస్తాం
- బిహార్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల నిర్మాణం

### పట్టణాభివృద్ధికి రూ.లక్ష కోట్లు

- నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్
- అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక
- రాష్ట్రాల రుణాల పరిమితి జీఎస్‌డీపీలో 0.5శాతం పెంపు
- అణుఇంధన రంగంలో సంస్కరణలు
- 2033 నాటికి ఐదు స్వదేశీ రియాక్టర్ల నిర్మాణం
- ఇందులో భాగంగా పాట్నా ఎయిర్‌పోర్టు విస్తరణ
- వెస్టర్న్ కోసి ప్రాజెక్టుకు మంజూరు
- బిహార్ మిథిలాంచల్ ప్రాంతంలో కొత్తగా రేవు ఏర్పాటు

### వచ్చే ఏడాది అదనంగా 10 వేల మెడికల్ సీట్లు

- రానున్న ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు
- వచ్చే ఏడాది అదనంగా 10 వేల మెడికల్ సీట్లు

వర్తకులకు 30 వేల పరిమితితో యూపీఐ క్రెడిట్ కార్డులు

- పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా
- కొత్త పథకాల అమలుకు రూ.10 లక్షల కోట్లు
- జల్‌జీవన్ మిషన్ కింద దేశంలోని ఇంటింటికీ తాగునీరు
- జల్‌జీవన్ మిషన్ గడువు 2028 వరకు పొడిగింపు

### బడ్జెట్ స్పీచ్..

- ఐదు ఐఐటీల ఆధునీకరణ
- AI రంగంలో CoE
- దేశంలోని ప్రతి జిల్లాలో క్యాన్సర్ ఆస్పత్రులు
- 200 ఈ-కేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు
- పీఎం స్వనిధి పథకం కింద రుణాల పెంపు

### భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

బడ్జెట్ డే నాడు స్టాక్ మార్కెట్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి.. సెన్సెక్స్ 300 పాయింట్లు ఎగబాకింది.

### స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల వరకు రుణాలు

- MSMEలకు రూ.20 కోట్ల వరకు రుణాలు
- తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి చేయూత
- కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్
- మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక
- అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు
- అన్ని ప్రభుత్వ హైస్కూల్స్‌కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు

### కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు

- రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంపు
- పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం
- కంది, మినుములు, మసూర్ పప్పు కొనుగోలు చేయనున్న కేంద్రం
- పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం

### ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన ప్రకటించిన నిర్మల

- ఈ పథకం ద్వారా 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి
- దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం
- గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పన

### పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం

- అధికవృద్ధి సాధిస్తున్న దేశాల్లో ఒకటి భారత ఆర్థిక వ్యవస్థ
- గురజాడ పద్యాన్ని ప్రస్తావించిన నిర్మలా సీతారామన్
- వ్యవసాయం, MSME, ఎగుమతులు, పెట్టుబడులు
- ఆరు రంగాల్లో సమూల మార్పులు
- పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం
- ప్రయోగాత్మకంగా 100 జిల్లాల్లో పీఎం ధన్‌ధాన్య కృషి యోజన
- 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం
- వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి
- పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక

### నిర్మలమ్మ నోట గురజాడ మాట

- గురజాడ అప్పారావు చెప్పిన ⋆దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. ను ప్రస్తావించిన కేంద్ర మంత్రి ఆర్థిక మంత్రి

### ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..

- బడ్జెట్‌కు ఆమోదం తెలపడానికి ముందు కేంద్ర కేబినెట్ సమావేశం అయింది.
- ఈ కేబినెట్ భేటీలో ప్రధాని మోదీ కీలకవ్యాఖ్యలు చేశారు.
- ఇది సామాన్యుల బడ్జెట్ అని మోదీ అన్నారు.
- మహిళలు, యువకుల ఆశల బడ్జెట్ అన్నారాయన.
- ఇది పేదలు, రైతుల బడ్జెట్ అని కేబినెట్ భేటీలో మోదీ వ్యాఖ్యానించారు.
- మొత్తానికి ఈ బడ్జెట్ ఎలా ఉంటుందో మోదీ మరోసారి బిగ్ హింట్ ఇచ్చారు.
- పేదలు, మధ్యతరగతి వర్గాలను మహాలక్ష్మి కరుణించాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని నిన్న చెప్పారు.

### కేంద్ర బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం

- పార్లమెంటు భవనంలో కేంద్ర కేబినెట్ సమావేశం ప్రారంభం అయింది.
- కేంద్ర బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- మరో అరగంటలో, అంటే ఉదయం 11గంటలకు నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.
- రైల్వేలకు బడ్జెట్ కేటాయింపు 15-18 శాతం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### బడ్జెట్ హైలైట్స్

- బీమారంగంలో వంద శాతం ఎఫ్‌డీఐకు అవకాశం కల్పించారు. కస్టమ్స్ చట్టంలో 7 రకాల సుంకాలను తొలగించారు. క్యాన్సర్ ఔషధాలు, సర్జికల్ పరికరాలపై సుంకాలు తగ్గించారు. లిథియం బ్యాటరీలపై పన్ను తొలగింపుతో Led టీవీలు, మొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తగ్గనున్నాయి.
- బడ్జెట్‌లో వేతనజీవులకు కేంద్రం భారీ ఊరట కల్పించింది. 12 లక్షల వరకు ఇన్‌కం ట్యాక్స్ మినహాయించింది. 12 నుంచి 16 లక్షల వరకు 15 శాతం, 16 నుంచి 20 లక్షల్లోపు ఆదాయంపై 20శాతం, 20 నుంచి రూ.24 లక్షల వరకు 25శాతం పన్ను విధిస్తారు. వచ్చే వారం కొత్త ఇన్‌కం ట్యాక్స్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపే అవకాశం ఉంది.
- వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, IIT, IIScలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు.
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించారు నిర్మల. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు.
- తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనిచ్చారు నిర్మల. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారు.
- గోడౌన్లు, నీటిపారుదల, రుణాల కల్పన, పప్పు ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి పథకం ప్రకటించారు నిర్మల. కంది, మినుములు, మైసూర్ పప్పు కొనుగోలుకు నిర్ణయించారు. పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం తెస్తున్నారు. స్టార్టప్‌ల కోసం 20 కోట్ల వరకు, MSMEలకు 10 కోట్ల వరకు రుణాలిచ్చేందుకు నిర్ణయించారు.
- ప్రధాని ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం ప్రకటించారు నిర్మల. ప్రయోగాత్మకంగా 100 జిల్లాల్లో కొత్త పథకం అమలు చేస్తామన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడతామన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటుతోపాటు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని మూడు నుంచి 5 లక్షలకు పెంచారు.
- లోక్‌సభలో బడ్జెట్‌ను ఎనిమిదోసారి ప్రవేశపెట్టారు కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అంటూ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, MSME, ఎగుమతులు, పెట్టుబడులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




## కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి
# 5 లక్షలకు పెంపు

బడ్జెట్‌లో రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితిని పెంచింది. ప్రస్తుతం రూ.3లక్షలుగా ఉన్న ఈ పరిమితిని.. రూ.5లక్షల వరకు పెంచుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని 1998లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకుని వ్యవసాయం సహా మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో స్వల్పకాలిక రుణాన్ని పొందవచ్చు. ఈ కార్డుల ద్వారా వ్యవసాయ సహా ఇతర అనుబంధ కార్యకలాపాలైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల కొనుగోలు, కూలీల ఖర్చు, పంట కోత ఖర్చులు వంటి అవసరాల కోసం ఈ కార్డు ద్వారా లోన్ తీసుకోవచ్చు. ఈ కిసాన్ క్రెడిట్ కార్డులతో బీమా సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఈ కిసాన్ క్రెడిట్ కార్డులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో పొందవచ్చు.

**ఆఫ్‌లైన్‌లో కిసాన్ క్రెడిట్ కార్డు ఎలా పొందాలంటే..**

— కిసాన్ క్రెడిట్ కార్డు కావాలనుకునే రైతులు.. తమ అకౌంట్ ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేటు బ్యాంకును సంప్రదించాలి. అక్కడ కిసాన్ క్రెడిట్ కార్డు దరఖాస్తు ఫారమ్ తీసుకుని.. అందులో పేర్కొన్న వివరాలను నమోదు చేయాలి. ఐడీ ప్రూఫ్ కింద ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్‌పోర్టుల్లో ఏదో ఒకటి చూపించాలి. దీనితో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, వ్యవసాయ భూమి పత్రాలను ఆ దరఖాస్తు ఫారమ్‌కు జత చేసి బ్యాంకులో సమర్పించాలి. అప్పుడు సంబంధింత బ్యాంకులు ఆ వివరాలను సరిచూసుకుని.. ఐదేళ్ల కాలపరిమితితో కూడిన కిసాన్ క్రెడిట్ కార్డును మంజూరు చేస్తుంది.

**ఆన్‌లైన్‌లో ఎలా..**

ఆన్‌లైన్‌లో కిసాన్ క్రెడిట్ కార్డు పొందాలంటే ముందుగా సంబంధిత బ్యాంక్ వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. అందులో రుణాలకు సంబంధించిన ఆప్షన్ ఎంచుకుని.. అందులో కిసాన్ క్రెడిట్ కార్డు అనే ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. అక్కడ అడిగిన వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు పూర్తయిన తర్వాత ఒక రిఫరెన్స్ నంబర్‌ను పొందుతారు. దాన్ని ఆధారంగా కార్డు స్టేటస్‌ను తెలుసుకోవచ్చు.

## బడ్జెట్ 2025పై నటుడు,
# ఎంపీ రవికిషన్ రియాక్షన్

2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన బడ్జెట్‌నును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నటుడు, గోరఖ్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రవికిషన్ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ మార్చే దిశగా ఈ బడ్జెట్‌ను పొందుపరిచినట్టు తెలిపారు. పేదవారి పిల్లలకు మెరుగైన భవిష్యత్ కోసం మన ప్రభుత్వ స్కూళ్లకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించేదిశగా అడుగులు పడ్డాయన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సారథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ పేదలు, మధ్యతరగతి వాళ్లకే కాకుండా ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం రూపొందించారని ప్రశంసించారు. అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.




## భక్తజనసంద్రమైన త్రివేణీసంగమం..50లక్షలమంది పుణ్యస్నానాలు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్తజనసంద్రంగా మారింది. అక్కడ జరుగుతున్న మహాకుంభమేళాలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. గంగ, యమున, సరస్వతి సదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. శనివారం ఉదయం 8 గంటల వరకూ 54లక్షల మంది నదీ స్నానాలు చేసినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. అందులో 10 లక్షల మందికిపైగా కల్పవాసులు కాగా మిగిలిన వారు యాత్రికులు. ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకూ 31 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు యూపీ అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది.



## గ్లామర్ డోస్ పెంచేసిన
# ప్రియాంక జవాల్కర్

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు చాలా తక్కువమంది ఉన్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. అందులో ఒకరు ప్రియాంక జవాల్కర్. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'టాక్సీవాలా'తో హీరోయిన్‌గా పరిచయమయ్యింది ప్రియాంక జవాల్కర్. 'టాక్సీవాలా'లో క్యూట్‌గా తన నటనతో ఆకట్టుకోవడంతో ప్రియాంకకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని ప్రేక్షకులు అనుకున్నారు. డెబ్యూ తర్వాత ప్రియాంక జవాల్కర్‌కు ఎక్కువగా అవకాశాలు రాలేదు. ఒకట్రెండు చిత్రాల్లోనే నటించి మెప్పించింది. ప్రస్తుతం ప్రియాంక అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌స్‌పై ఎలాంటి క్లారిటీ లేదు. కేవలం సోషల్ మీడియాకే తన అందం పరిమితమయ్యింది.





## బీజేపీకి మంత్రి సీతక్క కౌంటర్

సోనియా గాంధీ రాష్ట్రపతిని అవమానించారన్న BJP విమర్శలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. 'అసలు సమస్యలను దారి మళ్లించడం, కృత్రిమ వివాదాలను సృష్టించడమే BJP ఎజెండా. నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం, ప్రజా సమస్యల్ని పట్టించుకోకుండా సోనియా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు. రామమందిరం, కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవంలో రాష్ట్రపతిని పక్కన పెట్టిన వారికి ఆదివాసీల గురించి మాట్లాడే హక్కు లేదు' అని ట్వీట్ చేశారు.

## SC, ST చట్టాన్ని దుర్వినియోగం చేసేవాళ్లకు షాక్!

SC, ST అట్రాసిటీ చట్టంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై చర్చ జరుగుతోంది. ఈ చట్టం కింద నేర నిరూపణ జరగాలంటే నిందితుడు SC, ST వ్యక్తిని ఉద్దేశపూర్వకంగా ప్రజాసమక్షంలో బహిరంగంగా దూషించినట్టు నిరూపించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. రక్షణ కోసం తెచ్చిన ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసేవాళ్లకిది చెంపపెట్టేనని విశ్లేషకులు అంటున్నారు. దీని ప్రకారం ఇకపై నకిలీ కేసులు తగ్గే అవకాశముందని పేర్కొంటున్నారు. మరి మీరేమంటారు?



## సొంతగూటికి సీతా సోరెన్?

జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ వదిన, బీజేపీ మహిళా నేత సీతా సోరెన్ (Sita Soren) తిరిగి సొంతగూటికి చేరనున్నారు. మంగళవారం ఆమె జేఎంఎంలో చేరుతారంటూ జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఈ నెల 2న పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆమె బీజేపీని వీడి జేఎంఎం తీర్థం పుచ్చుకుంటారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు సీతా సోరెన్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో దుమ్కా నుంచి పోటీచేసిన ఆమె ఓటమి చవిచూశారు. కాగా, పార్టీ మార్పు ప్రచారంపై మీడియా ఆమెను సంప్రదించగా.. తాను ఈ నెల 2న దుమ్కా వెళ్తున్నానని, కాలమే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతుందని తెలిపారు. చర్చించే వాళ్లను చర్చించనివ్వండి అంటూ తాను సర్వతి పూజ కోసం అక్కడి వెళ్తున్నాని చెప్పారు. బీజేపీ నుంచి దుమ్కా లోక్‌సభ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె జేఎంఎంకు చెందిన నళిన్ సోరెన్ చేతిలో ఓడిపారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమె ఓటమి చవిచూశారు. ఆ ఎన్నికల్లో జంతారా నుంచి బరిలోకి దిగిన ఆమెను కాంగ్రెస్ అభ్యర్థి ఇర్ఫాన్ అన్సారీ 43,676 ఓట్ల భారీ మెజారిటీతో ఓడించారు.






## గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీన బడ్జెట్ : గౌరవ్ గొగోయ్

పార్లమెంటు లో ఇవాళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.



## నిర్మలా సీతారామన్ చీర ప్రత్యేకత ఇదే

బిహార్ రాష్ట్రానికి చెందిన మధుబని ఆర్ట్, పద్మ అవార్డు గ్రహీత దులారి దేవి కళకు గౌరవ సూచకంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఈ చీరను ధరించారు. గతంలో మిథిలా ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో క్రెడిట్ ఔట్‌రీచ్ యాక్టివిటీ కోసం వెళ్లినప్పుడు దులారి దేవిని నిర్మల కలిశారు. మధుబని ఆర్ట్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా దులారి దేవి ఈ చీరను బహూకరించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు ధరించాలని కోరారు.

**చరిత్ర సృష్టించనున్న నిర్మల**

2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నిర్మలా సీతారామన్ నేడు 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా అత్యధికసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగా చరిత్రకెక్కనున్నారు. ఇక మొత్తంగా ఎక్కువ బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు మాజీ పీఎం మొరార్జీ దేశాయ్(10సార్లు) పేరిట ఉంది. ప్రస్తుత కేంద్ర సర్కారుకు ఇంకో నాలుగేళ్ల గడువు ఉండటంతో ఆ రికార్డునూ నిర్మల దాటేందుకు మున్ముందు అవకాశం ఉంది.